Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143








Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 287 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :287 | శుక్రవారం 17 అక్టోబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4




## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ

- మరో 140 మంది లొంగు'బాట'
- నక్సలైట్లందరూ లొంగిపోవడానికి 70కి పైగా ఆయుధాలను తీసుకువస్తున్నట్లు సమాచారం
- భైరామ్‌గఢ్ నుండి ఇంద్రావతి నదిపై ఉన్న ఉస్పారి ఘాట్ వరకు భద్రతా దళాలు గట్టి భద్రతను మోహరించాయి
- ఉస్పారి ఘాట్ మార్గంలో బయటి వ్యక్తులెవరినీ ప్రయాణించడానికి అనుమతించడం లేదు.



## లాలూకు రాహుల్ ఫోన్.. సీట్ల ఒప్పందంపై మంతనాలు

- పోటీ విషయంలో ఒక ఒప్పందాన్ని ఖరారు చేయాలని ఇరు పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని సమాచారం.
- బీహార్ ఎన్నికలకు సంబంధించి మొదటి దశ నామినేషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి
- అయినప్పటికీ కీలక మిత్రపక్షాలైన ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఇంతవరకూ సీట్ల కేటాయింపు విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు.



## వెనెజువెలాలో సీఐఏ రహస్య ఆపరేషన్‌కు ట్రంప్ గ్రీన్ సిగ్నల్!

- వెనెజువెలా నుంచి పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు వస్తున్నాయి
- సముద్రం ద్వారా వస్తున్న వాటిని అడ్డుకోవడంతో పాటు ఆ దేశ ప్రజలు ఇక్కడ నేరాలకు పాల్పడి యూఎస్ జైళ్లలో ఉంటున్నారు
- మాదక ద్రవ్యాలు రావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి ఆగ్రహం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే.

# దేశ ఆర్థిక విప్లవానికి ఏపీ కీలక ప్రాంతం



- కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి
- రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది
- దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు కాబోతోంది
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా రాష్ట్రం
- కర్నూలు బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కర్నూలు**

దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ఓ కీలక ప్రాంతంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. శ్రీకాకుళం నుంచి అంగుల్ వరకూ గ్యాస్ పైప్ లైన్ ను జాతికి అంకితం చేశాం. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివద్ది దిశగా నడుస్తోంది. 20 వేల సిలిండర్ల సామర్థ్యం తో ఇండేన్ బాటిలింగ్ ప్లాంట్‌ను చిత్తూరులో ప్రారంభించాం. మల్టీమోడల్ ఇన్ఫ్రా ప్రాజెక్టులతో కనెక్టివిటీ పెంచుతున్నాం. సబ్బవరం నుంచి షీలా నగర్ వరకూ కొత్త హైవేతో కనెక్టివిటీ పెరిగింది. రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది... ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా ప్రాజెక్టులను ప్రారంభించుకున్నాం. వికసిత్ భారత్ 2047 - మిగతా3లో




## జిఎస్టీ సంస్కరణలతో రాష్ట్రప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి

- ఆంధ్రప్రదేశ్ కు అన్నివిధాలా ప్రధాని మోడీ సహకారం
- డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ తో ఎపిలో అభివృద్ధి పరుగులు
- కర్నూలు సూపర్ జిఎస్ టి - సూపర్ సేవింగ్స్ సభలో మంత్రి లోకేష్

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కర్నూలు**

ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోడీజీకి అపారమైన ప్రేమ. 16నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ 1 కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్ లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగిన బహిరంగ సభలో - మిగతా3లో



## నక్సలిజంపై పోరులో ఇది గుర్తుంచుకోదగ్గ రోజు

- రెండు రోజుల వ్యవధిలో 258 మంది మావోయిస్టులు లొంగిపోయారు
- భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నాం
- నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు తమ ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలి
- హోంమంత్రి అమిత్ షా

# రాయలసీమకు హైకోర్టు బెంచ్!

- కేంద్ర సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు
- సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు
- రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కర్నూలు**

రాయలసీమకు త్వరలో హైకోర్టు బెంచ్ రానుందని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు. తాను చూసిన ప్రధానుల్లో మోదీ అత్యంత ప్రగతిశీల నేత అని అన్నారు. దేశ అభివద్ధి కోసం ఆయన కీలకమైన సంస్కరణలు తీసుకువచ్చారని తద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటోందని అన్నారు. 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారతదేశం ప్రధాని మోదీ సంకల్పంతో ఇప్పుడు 4వ స్థానానికి చేరిందని... వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047కు దేశం సూపర్ పవర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. - మిగతా3లో

# కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు స్థిరంగా కొనసాగాలి



- ప్రధానమంత్రి మోదీ నిర్ణయంతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ప్రయోజనం
- కర్నూలు బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కర్నూలు**

కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు స్థిరంగా కొనసాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నిర్ణయంతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ప్రయోజనం కలిగింది. ఆత్మ నిర్భర భారత్ తో దేశాన్ని ప్రపంచ పటంలో నిలిపిన నాయకుడు మోదీ. పెట్టుబడులు రావాలంటే ప్రభుత్వాలపై నమ్మకం ఉండాలి. 'దేశంలో పన్నుల భారం పెరగడమే తప్ప ఎప్పుడూ తగ్గిన దాఖలాలు ఉండవు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుంది.



## భారత ఆర్థిక వ్యవస్థకు మా చమురు చాలా ముఖ్యం

- ట్రంప్ వ్యాఖ్యలపై రష్యా రెస్పాన్స్
- రష్యా డిస్కౌంట్‌పై భారత్‌కు చమురు ఎగుమతి చేస్తున్నది
- దాంతో ఆ దేశానికి ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతున్నది
- రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యా సాయపడినట్లు అవుతుంది

# గుజరాత్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

- గుజరాత్ మంత్రులంతా రాజీనామా..
- శుక్రవారం ఉదయం 11.30 గంటలకు గుజరాత్ కొత్త మంత్రివర్గం ఏర్పడనున్నది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నది



# నాణ్యమైన బోధనే లక్ష్యం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 16:**
శ్రీకాళహస్తి ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కార్వేటినగరం డైట్ సీనియర్ లెక్చరర్ ఏ హేమలత అన్నారు. పట్టణంలోని ఆర్ పిబిఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ బిపి అగ్రహారం పాఠశాలను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో టీచర్ హ్యాండ్ బుక్స్, అసెస్మెంట్ బుక్స్, విద్యార్థుల ప్రగతి, హొలిస్టిక్ కార్డ్స్, స్టూడెంట్ అటెండెన్స్ విద్యాప్రవేశ్, రీడింగ్ అండ్ రైటింగ్ ఎబిలిటీ, ఎఫ్ ఎల్ ఎన్, టీచింగ్ అట్ రైట్ లెవెల్ టెరల్ అమలు తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆర్పీబీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకం భోజనాన్ని పరిశీలించిన ఆమె స్వయంగా వంటకాలను తిని చూచి రుచికరంగా శుచికరంగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, నౌజియా, సి ఆర్ ఎం టి మునిమోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరకంబాడీ పంచాయతీలో దోమకాటు బాధలు

## కార్యదర్శికి సీఐటీయూ వినతిపత్రం సమర్పణ



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్16 :**
కరకంబాడీ పంచాయతీ పరిధిలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వ్యాపిస్తున్న నేపథ్యంలో తక్షణ చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నాయకులు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ ఇటీవలి వర్షాల వల్ల కరకంబాడీ, సి.ఆర్.నగర్,తారకరామానగర్ ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగి దోమల పెరుగుదలకు దారితీసింది.దీనివల్ల ప్రజలు డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలతో బాధపడుతున్నారు. పంచాయతీ తక్షణ చర్యలు తీసుకుని,దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఆయన పంచాయతీ శుభ్రతా కార్మికులకు దీపావళి సందర్భంగా ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేణిగుంట సీఐటీయూ మండల కన్వీనర్ సెల్వరాజు మాట్లాడుతూ తారకరామానగర్‌లో వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడి, ఆ నీటిలో దోమలు పెరుగుతున్నాయి. పంచాయతీ వెంటనే గుంతలను మట్టి లేదా కంకరతో పూడ్చాలని అన్నారు. సీఐటీయూ ఆటో రంగం నాయకురాలు దీపా మాట్లాడుతూ తారకరామానగర్ 339 ప్లాట్ వీధిలో వీధి లైట్లు వెలగడం లేదు.వెంటనే వాటిని సరిచేయాలని కోరారు.

## మానవత్వాన్ని చాటుతున్న

# డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 16:**
శ్రీకాళహస్తి సమాజ సేవే తన జీవిత ఆశయమని ప్రముఖ సంఘం సేవకులు్ డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పారు. సత్యవేడు నియోజక వర్గం బుచ్చినాయుడు కండ్రిగ మండలం గోవిందప్పకండ్రిగ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులు 70మందికి గురువారం ఆయన విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు వంటి సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ... తాను గత కొన్నేళ్లుగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో వేలాది మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారికి తనవంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు. తాను పేద కుటుంబంలో జన్మించినందున... పేద విద్యార్థుల కష్టాలు తెలుసన్నారు. విద్యతో పేదరికం జయించవచ్చన్నారు. అందుకే పేద విద్యార్థులను తాను ప్రోత్సహిస్తున్నానని కోటేశ్వరబాబు తెలిపారు. గోవిందప్పకండ్రిగ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సుబ్రహ్మణ్యం సూచనల మేరకు తాను ఈ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు తనవంతు సహకారం అందిస్తున్నారు. ఈ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. భవష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమం కొనసాగిస్తానని డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చలముని, స్వరూప, పవిత్ర, విశాలాంధ్ర తొట్టంబేడు విలేకరి పురుషోత్తం, మస్తాన్ పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 16:**
శ్రీకాళహస్తి పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేటబ్రదర్స్ ఆధ్వర్యంలో 65వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసంపనిచేసే జనసేననాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రదీప్ కుమార్, తేజ, మనీ, మహేష్, నవీన్, చందు, ముని చంద్ర, రాజా, చందు, వీర మహిళలు బత్తెమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం మెచ్చేలా దేశాన్ని ప్రగతి పథంలో

# నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీసేవలు



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్16:**
ప్రపంచం మెచ్చేలా భారతదేశన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సేవలకు ఆకర్షతులై బిజెపి పార్టీలో త్వరలో చేరుతున్నానని స్వర్ణ భూమి ట్రస్ట్ చైర్మన్ మాజీ జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు ఉడమలకుర్తి మాజీ సర్పంచ్ సురేష్ రాజు అన్నారు. గురువారం ఎస్ఆర్ పురం మండలం ఉడమలకుర్తి పంచాయతీ ఉడమలకుర్తి గ్రామంలో ఎస్ ఆర్ పురం మండల బిజెపి అధ్యక్షులు జ్యోతి రెడ్డి సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ రాజేంద్రన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ రాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథకంలో నడిపిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ సేవలను గుర్తించి త్వరలో రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షుడు సమక్షంలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకుంటానని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని సురేష్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నాయకురాలు రాజమ్మ, వాసు తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలతో కూడిన ఆహారమే ఆరోగ్యానికి పునాది




**కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్16:**
బాలింతలు,గర్భవతులకు పోషక విలువలతో కూడిన పోషకాహారం అందించడం, వల్ల ఆరోగ్యంగా ఉంటారని పులిచెర్ల ఐసి డిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతి మిట్టమీద రాచపల్లెఅంగన్వా డి కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లి గర్భం నుంచి జన్మించిన పురిటి బిడ్డకు తల్లిపాలు మాత్రమే అందించాలని అన్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని అన్నారు.బాలింతలు, గర్భవతులు, పురిటి పిల్లలు, కిశోర బాలికలు తీసుకోవలసిన పోషకాహారం జాగ్రత్తలు ఆరోగ్య చికిత్సలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. పోషక పదార్థాల పై ప్రదర్శన నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భవతులు బాలింతలకు బియ్యం, పప్పు ,నూనె, బాలామృతం, బాల సంజీవని కిట్ వివిధ రకాల పోషక విలువలతో కూడిన పోషక పదార్థాలు అందిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉషారాణి,డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు బాబు, గణేష్, ఎంఎల్ హెచ్ పి జబిన్ తాజ్, ఏఎన్ఎం సుమిత్ర, ఆశా కార్యకర్త కళా రంజని,అంగన్వాడి కార్యకర్తలు యర్రమ్మ, కళావతి, శోభారాణి, అంగన్వాడి సహాయకురాలు రజిని పాల్గొన్నారు.

# జీఎస్టీ పై అవగాహన ర్యాలీకి విశేష స్పందన



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 16:**
అన్నమయ్యజిల్లా పీలేరు పట్టణంలో గురువారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ కుమారి ఆధ్వర్యంలో "జీఎస్టీ తగ్గింపు పై అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వాహనదారులు, వాహన డీలర్లు, డ్రైవర్లు, వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమ్మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం వాహన రంగంపై ఉన్న పన్ను భారాన్ని తగ్గించే దిశగా జీఎస్టీ సడలింపులు చేయడం, డ్రైవర్లు, చిన్న వ్యాపారుల జీవనోపాధికి ఊతమి స్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేషావలి. యంగ్ ప్రొఫెషనల్ టీం సభ్యులు ఏ. చందన జ్యోతి, సి.వి.ఏ.పి.యు టీం సభ్యులు టి. శ్వేత, ఎం. స్వాతి, బి. విష్ణు ప్రియ, బి. లీల పాల్గొన్నారు. అలాగే ఆటో యూనియన్ నాయకుడు చాంద్ భాషా డీలర్లు, యజమానులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## గూగుల్ రాకతో రాష్ట్రానికి ఆదాయంతో పాటు

# మెండుగా ఉద్యోగ అవకాశాలు



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 16:**
గూగుల్ రాకతో ఎఐ సిటీగా విశాఖపట్నం రూపాంతరం చెందుతొందని దీంతో రాష్ట్రానికి భారీఆదాయంతో పాటు యువతకు 1.88 లక్షల ఉద్యోగావకాశాలు చేకూరనున్నాయని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుపై గూగుల్ సంస్థతో ఏపీప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న అంశాన్ని వివరిస్తూ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విశాఖపట్నంలో ఒక గిగావాట్ హైపర్స్కల్ డేటా సెంటర్ క్యాంపస్ ను అభివృద్ధి చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గూగుల్తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం శుభపరిణామమన్నారు. కూటమి ప్రభుత్వం చొరవతో, వైజాగ్లో ఏర్పడుతున్న ఏఐ సిటీకి దాదాపు వి10బిలియన్ల పెట్టుబడి పెట్టనుందన్నారు. ఆసియాలో గూగుల్ చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా విశాఖపట్నంలో ఈ సెంటర్ నిలవనుందన్నారు. రాష్ట్రం ఒక స్వర్గధామంగా మారుతోంది. వైజాగ్‌లో 1 గిగావాట్ సామర్థ్యంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడం, భారతదేశా న్ని డిజిటల్ పవర్ హౌస్ మార్చే దిశగా తొలి అడుగుగా నిలుస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంచనా ప్రకారం, ఈ ప్రాజెక్ట్ 2028-2032 కాలంలో సగటు న సంవత్సరానికి రూ.10,518 కోట్ల జీఎస్డీపీ వాటాతోపాటు సుమారు 1,88,220 ఉద్యోగాలను సృష్టించనుందని వివరించారు. గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా సంవత్సరానికి రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. మొత్తం ఐదేళ్ళలో సుమారు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోనుందని, సీఎం చంద్రబాబు బ్రాండింగ్, మంత్రి లోకేష్ నిరంతర కృషితో గూగుల్ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి విశాఖకు వచ్చేసిందన్నా రు.దేశంలో సురక్షిత నగరాల్లో ఒకటిగా గుర్తింపు తెచ్చుకున్న గ్రేటర్ విశాఖపట్నం.. ఇప్పుడు ఐటీ, డేటా సిటీ నగరంగా రూపాంతరం కానుందన్నారు.

# వర్సిటీలో ఇండస్ట్రియల్ ట్రైనింగ్స్ అండ్ ఇంటెన్షిప్ ప్రోగ్రాం

## ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 16:**
కుప్పం ద్రావిడ యూనివర్సిటీ నందు ఇనోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే బిఎస్సీ కంప్యూటర్స్, బిబిఏ, బీకాం కంప్యూటర్స్‌కు చెందిన విద్యార్థులకు ఇండస్ట్రియల్ ట్రైనింగ్స్ అండ్ ఇంటెన్షిప్ ప్రోగ్రాం యొక్క వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రర్ కిరణ్ కుమారు, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ విజయ వర్ధిని, అకడమిక్ డీన్ కేశవ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, నాయకులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యాన శాఖ వారిచే అభివృద్ధి దిశలో భాగంగా రైతులకి

## కలిమికాయల మొక్కలు పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 16:**
శాంతిపురం, రామకుప్పం, కుప్పం మూడు మండలాల్లో ను 10వేల కలిమికాయల మొక్కలను ప్రభుత్వం ఉచితముగా సబ్సిడీ రూపంలో అందిస్తుంది రైతులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని మాజీ టీడీపీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు తెలియపరిచారు. ఉద్యాన శాఖ ఆఫీసర్ విజయ మాటాడుతూ రైతులు మామిడి పంటలు వేసి చాలా మంది నష్టపోతున్నారు. దయ చేసి రాబోయే రోజుల్లో కలిమికాయల పంటను పండించి నట్లయితే మంచి గిట్టు బాటు ధరలు అందుతాయాని డైరెక్ట్‌గా చేను దగ్గరకే వచ్చిఈ కలిమ్ పండ్లను మార్కెట్ వారు కొనుగోలు చేస్తారని బేకరీ వంటిషాప్ తయారు చేసే ఫుడ్స్‌కి ఇవ్వి వాడుతారని మంచి గిరాకీ ఉన్నటువంటి పండ్లని ఉద్యానశాఖ ఆఫీసర్ విజయ తెలియచేసారు. టీడీపీ ప్రభుత్వం ఇలాంటి కార్యకార్యక్రమాలుచే రైతులకు ప్రోత్సాహదిశగా ఎన్‌డిఏ, టీడీపీ కూటమి ప్రభుత్వములు రైతులుకి అండదండగా ముందుండి,నడిపిస్తున్నాయని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు వ్యాఖ్యణించారు.

## జీవవనరుల కేంద్రాన్ని ప్రారంభించిన

# వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మునిరాజు



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 16:**
రైతుల ఆర్థికాభివృద్ధి, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం లక్ష్యంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మునిరాజు గురువారం గుడుపల్లి, రామకుప్పం మండలాల పరిధిలో పలు కార్యక్రమాలు పాల్గొన్నారు. ముందుగా గుడుపల్లి మండల పరిధిలోని శెట్టిపల్లి క్రాస్ వద్ద ప్రకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన జీవవనరుల ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించి, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మునిరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ రైతులకు సబ్సిడీతో వివిధ పరికరాలు, జీవవనరులు అందిస్తోందని, ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని తెలిపారు. తరువాత ఆయన ఉద్యానవన శాఖ అధికారులతో చర్చించి, రైతులకు అందించే సబ్సిడీ, పంటల వివిధ పథకాలు, సాగు విధానాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామకుప్పం వెలుగు కార్యాల యంలో వెలుగు, ఉపాధి శాఖ అధికారులతో సమావేశమై రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పిఒ), ప్రకృతి వ్యవసాయం విస్తరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. తరువాత రామకుప్పం మార్కెట్‌యార్డ్‌ను సందర్శించి, అక్కడ ఉన్న వసతులు, గోదాములు, నీటివసతి, రహదారి వంటి అంశాలను పరిశీలించారు. మార్కెట్ యార్డ్‌లో రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది, వెలుగు ప్రాజెక్టు ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కుప్పం షాదీఖానా చైర్మన్, డైరెక్టర్‌కు సన్మానం

**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 16:**



షాదీఖానా చైర్మన్ సర్దార్ భాష, డైరెక్టర్ అబ్దుల్ గఫ్ఫార్‌లను ఎన్నుకోవడంపై ఆనందం వ్యక్తం చేస్తూ కుప్పం మండలం రాగిమాను మిట్ట గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు చైర్మన్, డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పాత షాదీఖానాతో పాటు కొత్తగా నిర్మించే షాదీఖానాలను మైనార్టీలకు త్వరగా అందుబాటులో తెచ్చేలా నూత న కమిటీ కృషి చేస్తుందని చైర్మన్ సర్దార్ భాష పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో కుప్పం మండల అధ్యక్షుడు రాజగోపాల్, కుప్పం నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్, టిడిపి నేతలు శివప్ప, అన్సర్ భాష, అజీమ్, రిజ్వాన్, అక్మల్, షాయాదు, బర్కత్, ఇదాయత్, జకావుల్లా తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ పై అవగాహన ర్యాలీ

**పెనుమూరు, చిత్తూరు ఎక్సప్రెస్, అక్టోబర్ 16:**




గురువారం నాడు సామోజిక ఆరోగ్య కేంద్రం పెనుమూరు హాస్పిటల్ సిబ్బంది, డాక్టర్ శ్రీధర్ బాబు మెడికల్ ఆఫీసర్, డాక్టర్లు డాక్టర్ మధులత, డాక్టర్ శ్రీ తేజ, డాక్టర్ స్వర్ణలత, హెడ్ నర్సు నిర్మలా దేవి, ఇతర నర్సింగ్ స్టాఫ్, మరియు సయ్యద్ ఇర్షాద్ సీనియర్ ఫార్మసీ ఆఫీసర్, సంతోష్ ల్యాబ్ టెక్నీషియన్, సిబ్బంది, అందరూ సిపిఆర్ గుండెకు సంబంధించి ర్యాలీ నిర్వ హించి కార్డియా పులమరి రిసక్షనేషన్ గురించి ప్రజలు తెలలిజేనారు.

మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# చిత్తడి నేలల గుర్తింపు...
# సంరక్షణతో పర్యాటక అభివృద్ధికి శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశ చరిత్రలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున చిత్తడి నేలలకు గుర్తించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని తెలిపారు. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో వేలాది ఎకరాల్లో విస్తరించి వున్న మూడు చిత్తడి నేలలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక ప్రాజెక్టుకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. కొల్లేరు మాదిరిగా మరిన్ని చిత్తడి నేలలకు రాంసర్ గుర్తింపు దక్కేలా అటవీ శాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని చెప్పారు.

మంగళవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల భౌగోళిక సరిహద్దుల గుర్తింపు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "సుప్రీం కోర్టు ఆదేశాలకు లోబడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా 23,450 చిత్తడి నేలలు ఉన్నాయి. అందులో 99.3 శాతం నేలలకు డిజిటల్ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. వీటికి ఈ నెల 28 లోపు భౌతిక సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. అందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి ఆ ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి.పోరాటయాత్రలో సోంపేట చిత్తడి నేలలను పరిశీలించానుచిత్తడి నేలల గుర్తింపు, అభివృద్ధి ప్రక్రియలో అన్ని రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. రాష్ట్ర పరిధిలో ఒకేసారి 16 చిత్తడి నేలలకు టెక్నికల్, గ్రీవెన్స్ కమిటీ ఆమోదం లభించింది. వీటిని అధికారికంగా గుర్తిస్తూ నోటిఫై చేయబోతున్నాం. దక్షిణ భారత దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి చిత్తడి నేలలకు గుర్తింపు ఇచ్చి చరిత్ర సృష్టించబోతున్నాం. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో 5 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న పెద్ద బీల, చిన బీల, తుంపర, చిత్తడి నేలలను ఒక కారిడార్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. 2018లో పోరాట యాత్ర సందర్భంగా సోంపేట



ప్రాంతంలో చిత్తడి నేలలను పరిశీలించాను. పర్యవేక్షణ లేక పేద బీల, చిన బీల ప్రాంతం ఆక్రమణలకు గురైన విషయం స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వస్తే ప్రకృతి ప్రసాదితమైన ఆ చిత్తడి నేలలకు రక్షణ కల్పించడంతోపాటు అభివృద్ధి చేయాలని భావించాము. అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా సోంపేట చిత్తడి నేలలకు అధికారిక గుర్తింపు తీసుకువచ్చే చర్యల్లో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది. పెద బీల, చిన బీల, తుంపర కలిపి వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఆ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తాం. ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అనంతపురం జిల్లా పరిధిలోని వీరాపురం, రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రంలో విస్తరించి ఉన్న చిత్తడి నేలలు అరుదైన పక్షి జాతులకు నెలవుగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక పక్షుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలోనే అతిపెద్ది చిత్తడినేలగా రాంసర్(అంతర్జాతీయ) గుర్తింపు పొందిన కొల్లేరు లాంటి సరస్సుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కొల్లేరు చిత్తడి నేల పరిరక్షణ కోసం అటవీశాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో 'కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించాను. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన మిగిలిన చిత్తడి నేలలకు కూడా అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు కృషి చేయాలి" అని చెప్పారు. ఈ సమావేశంలో సీసీఎల్ఏ జయలక్ష్మి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఏపీసీసీఎఫ్ శాంతిప్రియ పాండే, అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్. శరవణన్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఫరిదా థంపాల్, ప్రముఖ శాస్త్రవేత్తలు రామ సుబ్రహ్మణ్యన్, డాక్టర్ గోల్డిన్ ఖుద్రోస్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పరకామణి పాపం ఎవరిది...

**తిరుమల :** దేవ దేవుడి సన్నిధి. ఏడు కొండల వాడి ఖజానా. శేషాద్రివాసుడి హుండీ లెక్కించే అవకాశమే అదృష్టం. కానీ అందులో కూడా చేతివాటం ప్రదర్శించి పాపం అంటగట్టుకున్నారు కొందరు. తిరుమల తిరుపతి దేవస్థానం పరికామణి విభాగంలో జరిగిన దొంగతనం కేసు మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చింది. అప్పటి ఉద్యోగి రవికుమార్ 920 డాలర్లు కొట్టేశారని టీటీడీ విజిలెన్స్ అధికారులు ఏప్రిల్ 2023లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో లోక్ అదాలత్ ముందు రవికుమార్‌తో రాజీ కుదిరింది.ఈ రాజీ నిర్ణయం చట్టపరంగా ఎంతవరకు కరెక్ట్ అన్న వివాదం మొదలైంది. ఈ చోరీపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగలేదని..ఓ జర్నలిస్టు హైకోర్టులో పిటిషన్ వేయడంతో మళ్లీ చర్చ స్టార్ట్ అయింది. పరకామణి చోరీ కేసుకు సంబంధించి..ఖజానా రికార్డులు, రాజీ ఒప్పంద పత్రాలు సీజ్ చేయాలని హైకోర్టు సూచించింది. అయితే పోలీస్ అధికారులు కోర్టు ఆదేశాలను పాటించలేదని లేటెస్ట్‌గా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా పోలీస్ స్టేషన్లనే మూసివేయండి అంటూ ఘాటుగా స్పందించింది. దీంతో వెంటనే సీఐడీ అధికారులు రంగంలోకి దిగారు. పరకామణి కేసుకు సంబంధించి టీటీడీ పాలక మండలి తీర్మానాలు.. లోక్ అదాలత్‌లో రాజీ చేసిన ఫైల్స్ అన్ని పరిశీలించారు సీఐడీ అధికారులు. ఆ డాక్యుమెంట్స్ అన్నీ సీజ్ చేశారు. సీసీ పుటేజీను కూడా పరిశీలిస్తున్నామని అధికారులు చెప్తున్నారు. పరకామణి చోరీ కేసు నమోదైన తిరుమల వన్ టౌన్ పీఎస్‌లో రికార్డుల పరిశీలించారు.లోక్ అదాలత్‌లో రాజీ తర్వాత..పరకామణి లెక్కింపులో చోరీ చేసిన రవికుమార్..టీటీడీకి రూ.14 కోట్ల విలువైన ఆస్తులను విరాళంగా ఇచ్చినట్లు గుర్తించారు. అయితే రాజీ ద్వారా నిందితుడిపై చర్యలు నిలిపివేయడమే పెద్ద వివాదం అవుతోంది. ఈ విషయంపై ఇప్పటికే టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి ఈ మధ్యే ప్రెస్‌మీట్ పెట్టి మరీ అప్పటి టీటీడీ పెద్దలపై అలిగేషన్స్ చేశారు. స్వామివారి సొమ్మును స్వాహా చేస్తే చర్యలు తీసుకోకుండా..ప్రైవేటుగా సెటిల్ చేయడమేంటి..అలా చేయడానికి మీకు ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు.శ్రీవారి హుండీని దొంగ తనం చేసిన రవికుమార్ అనే వ్యక్తిని కోర్టులో నిందితుడిగా ప్రవేశపెట్టకుండానే..లోక్ అదాలత్‌లో రాజీచేయడం, అతడు చోరీ చేస్తుండగా సీసీ పుటేజీకి చిక్కడం వంటి బలమైన ఆధారాలు ఉన్నా చర్యలు తీసుకోకపోవడంపై కూటమి పెద్దలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ.వంద కోట్ల వరకు శ్రీవారి హుండీ నుంచి దోచేశారని, 40 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను బినామీ పేర్లతో రాయించుకున్నారని.. భూమన కరుణాకర్‌రెడ్డి టార్గెట్‌గా అలిగేషన్స్ చేస్తున్నారు కూటమి నేతలుఆ మధ్య టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి బయటపెట్టిన వీడియోతో తిరుమల వేదికగా రాజకీయం మరోసారి వేడెక్కింది. అయితే తన మీద వచ్చిన ఆరోపణలపై భూమన కరుణాకర్‌రెడ్డి కూడా సీరియస్‌గానే రియాక్ట్ అయ్యారు. తాను టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పరకామణిలో దొంగతనం జరిగినట్లు నిరూపిస్తే తల నరుక్కుంటానని సవాల్ చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే రవికుమార్ శ్రీవారి హుండీ లెక్కింపులో దొంగతనం చేశారని భూమన అంటున్నారు.రవికుమార్ కుటుంబ సభ్యులు పాప పరిహారంగా తమ ఆస్తులను టీటీడీకి రాసిచ్చారని చెప్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పరకామణి చోరీ జరిగిందని.. రవికుమార్ అనే వ్యక్తి వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని కూటమి ఆరోపిస్తోంది. ఒక ఉద్యోగి టీటీడీకి రూ.14కోట్లు రాసిచ్చారంటే..శ్రీవారి ఖజానా నుంచి ఎంత కొట్టేశారో అర్థం చేసుకోవచ్చంటున్నారు.పైగా రవికుమార్ నుంచి అప్పుడు టీటీడీలో కీలకంగా ఉన్న నేతలు ఆస్తులు రాయించుకున్నారని కూడా ఆరోపిస్తున్నారు. ఇప్పుడు సీఐడీ విచారణతో ఇది ఎవరికి మెడకు చుట్టుకుంటుందోనన్న టెన్షన్ మొదలైంది. ఇప్పటికే రోజుకో ఇష్యూ ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది. ఇప్పుడు పరకామణి ఎపిసోడ్ ఎటు దారితీయబోతోంతో.. ఎవరెవరు బుక్ అవుతారో వేచి చూడాలి మరి.

# రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా రుషికొండ భవనాలు

**విశాఖపట్టణం :** ఎన్నికలకు ముందు అదే రచ్చ. ఎన్నికలు అయిపోయి..15 నెలలు అవుతున్నా..ఆ భవనాల చుట్టే ఏపీ పాలిటిక్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఆ కట్టడాలు వైసీపీకి చేయాల్సినంత డ్యామేజ్ చేశాయి. కూటమికి కావాల్సిన ప్లస్ పాయింట్‌గా మారాయి. అయినా ఇప్పటివరకు రుషికొండ భవనాలు రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా ఉండిపోతున్నాయి. ప్రతీ నెల రోజులకోసారి ఏదో విధంగా సాగరతీరంలో వైసీపీ హయాంలో కొండను తవ్వేసి కట్టిన కట్టడాల మీదే డిస్కషన్ నడుస్తోంది.ఇప్పుడు మరోసారిలైమ్‌లైట్‌లోకి వచ్చేసింది రుషికొండ ఇష్యూ. విశాఖ సాగర తీరాన వైసీపీ హయాంలో కట్టిన రుషికొండ భవనాల రచ్చ క్లైమాక్స్‌కు చేరేలా కనిపిస్తోంది. సర్కార్ క్యాబినెట్ సబ్‌కమిటీ చర్చలు స్టార్ట్ చేయడంతో..రుషికొండ నిర్మాణాలను దేనికి యూజ్ చేస్తారనే దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. రుషికొండ భవనాలను ఏపీ సర్కార్ ఏం చేయబోతోంది?ప్రభుత్వమే వాడుకుంటుందా? రిసార్టులు, హోటల్స్ కోసం రెంట్‌కు ఇస్తారా? సబ్ కమిటీ సూచనలు ఎలా ఉండబోతున్నాయి? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఇదంతా ఇలా ఉండగానే రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మార్చాలని గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు వంటి వాళ్లు ప్రతిపాదించడం హాట్ టాపిక్ అవుతోంది.మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యి.. రుషికొండ భవనాలను ఏ విధంగా వినియోగించుకోవాలనే దానిపై చర్చించింది. ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్న రుషికొండ కట్టడాలతో నెలకు రూ.25 లక్షలు విద్యుత్ ఛార్జీలు, మెయింటనెన్స్ ఖర్చులు భరించాల్సి వస్తోందని చెబుతోంది ప్రభుత్వం. గతంలో రూ.7 కోట్లు ఆదాయం వచ్చే చోట ఇప్పుడు ప్రభుత్వం ఎదురు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు మంత్రులు. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై



ప్రజాభిప్రాయాలు కోరుతూ ప్రకటన ఇవ్వాలని, ప్రజల అభిప్రాయం ప్రకారం డెసిషన్ తీసుకోవాలి క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. హోటల్స్ నిర్వహణ, మానసిక వికలాంగుల చికిత్సాలయ ఏర్పాటు చేయాలంటూ వచ్చిన ప్రతిపాదనలు, సలహాలను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తోందట. అయితే ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే రుషికొండ భవనాలపై ఓ నిర్ణయానికి రావాలని భావిస్తున్నారట.రుషికొండ భవనాలను విషయంలో కూటమి టార్గెట్‌గా వైసీపీ. జగన్ ఫ్యామిలీ సాగర తీరంలో సేద తీరేందుకు..అద్భుతమైన ప్యాలెస్ కట్టారని ముందు నుంచి ఆరోపిస్తూ వస్తోంది కూటమి. అందులో బాత్ టబ్‌లు, లైటింగ్ అరేంజ్‌మెంట్స్..సీ వ్యూ..అంతా జగన్ ఇష్ట ప్రకారం.. అతని కుటుంబ సౌఖ్యం కోసం నిర్మించారని విమర్శిస్తున్నారు. ఈ అలిగేషన్స్‌ను తిప్పికొట్టడంతో వైసీపీ ఇప్పటికీ ఫెయిల్ అవుతూ వస్తూనే ఉంది.ఈ క్రమంలో అదే రుషికొండ భవనాలను అస్త్రంగా చేసుకుని జగన్‌ను, వైసీపీని సందర్భం దొరికినప్పుడల్లా ర్యాగింగ్ చేస్తున్నాయి కూటమి పార్టీలు. పైగా మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న ప్రతిపాదనను తెరమీదకు తెచ్చి ఇండైరెక్టుగా జగన్‌ను టార్గెట్ చేస్తోంది. వైసీపీ హయాంలో తుగ్లక్ పాలన జరిగిందని.. టీడీపీ, బీజేపీ, జనసేన మొదటి నుంచి విమర్శిస్తూ వస్తున్నాయ్. కానీ ఇది రాజకీయ విమర్శగానే భావించారు జనం. కానీ ఇప్పుడు రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న టాక్‌తో..మళ్లీ జగన్‌ను ర్యాగింగ్ చేస్తోంది కూటమి. రుషికొండ భవనాలపై ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉండబోతుందో..వైసీపీ రియాక్షన్ ఏంటో చూడాలి మరి.

## జిఎస్టీ సంస్కరణలతో రాష్ట్రప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి

-మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోడీ ముఖ్యఅతిధిగా హాజరుకాగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం - అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ 1 కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ప్లేసెస్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటిష్ వాళ్ళను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి గారు, ముత్తుకూరు గౌడప్ప గారు జన్మించిన గొప్ప నేల ఉమ్మడి కర్నూలు జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు. సూపర్ జిఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ తో దసరా, దీపావళి కలిపి ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించారు. ట్యాక్స్ తగ్గడం వలన ఒక్కో పేద, మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 15 వేలు మిగులుతుంది. జిఎస్టి తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని నమో అన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం, వ్యవసాయం... ఇలా పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువు పై జీఎస్టీ తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన నమో కి పండగ. పేద ప్రజల ఆనందమే మన నమో కి పండగ. పేదరికం లేని దేశమే మన నమో కల. జిఎస్టీ తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్న తరువాత మన ఫైనాన్స్ మంత్రి కేశవ్ వచ్చి దాదాపు 8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు ... పేద ప్రజలకు 8 వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని సిఎం అన్నారు. నమో ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు గారు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు.

కేంద్రం లో మన నమో ... రాష్ట్రంలో మన సిబిఎన్. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కు ను కాపాడుకున్నాం. విశాఖ లో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రం లో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు వాళ్లు మాకు మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. వెంటనే మన ముఖ్యమంత్రి ప్రధానిని కలిసి చెప్పిన వెంటనే ఆయన దానికి అంగీకరించారు. నమో సహకారం వల్లే భారత్ లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ , డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్. నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత దేశానికి ప్రధానిగా నమో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. కష్టపడి పనిచేయడానికి ప్రత్యామ్నాయం లేదు. 25 ఏళ్ల అధికారంలో ఉన్నా మన నమో మొదటి రోజు ఎంత కష్టపడ్డారో ఇప్పటికీ అంతే హార్డ్ వర్క్ చేస్తూనే ఉన్నారు. గుజరాత్ ను పవర్ ఫుల్ స్టేట్ గా మార్చారు. ఇప్పుడు భారత దేశాన్ని సూపర్ పవర్ గా మారుస్తున్నారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు. మన దేశ ప్రభుత్వాలు యూఎన్ దగ్గరకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవారు. మన నమో రూటే సెపరేటు. పెహల్గావ్ లో నమో కొట్టిన దెబ్బకి పాకిస్థాన్ దిమ్మ తిరిగిపోయింది. అమెరికా ట్యాక్సులు పెంచితే పెద్ద పెద్ద దేశాలు కూడా వణికిపోయాయి. నమో ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. నమోకి దేశ ప్రజలు అంటే నమ్మకం.. మనకి నమో అంటే నమ్మకం. ఆ నమ్మకమే దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## రాయలసీమకు హైకోర్టు బెంచ్!

-మొదటిపేజీ తరువాయి

ఆపరేషన్ సింధూర్ ద్వారా సైనిక పరంగా భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటేలా చేశారని ముఖ్యమంత్రి అన్నారు. ఒకే దేశం %-% ఒకే పన్ను %-% ఒకే మార్కెట్ నినాదంతో వచ్చిన జీఎస్టీ పన్ను విధానంలో ప్రస్తుత సంస్కరణల వల్ల 99 శాతం వస్తువులు సున్నా నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని.. తద్వారా అన్ని వస్తువుల ధరలు తగ్గాయని సీఎం అన్నారు. జీఎస్టీ 2.0తో పన్నులు తగ్గి పేదలు, మధ్యతరగతికి గణనీయంగా ఉపశమనం కలిగిందని అటు వ్యాపారులు, ఎంఎస్ఎంఈ వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతులు, చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, వద్ధులు, కూలీలు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకు లబ్ధి కలిగించేలా సంస్కరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికీ రూ.15 వేల వరకూ ఆదా అవుతుందని స్పష్టం చేశారు. దసరా నుంచి దీపావళి వరకూ జీఎస్టీ సంస్కరణల్ని పండుగలా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 98 వేల ఈవెంట్లు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు. జీఎస్టీ బచత్ ఉత్సవ్ కాస్తా ఇవాళ భరోసా ఉత్సవ్ గా మారిందని చంద్రబాబు అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రానికి డబుల్ ప్రయోజనాలు కలుగుతున్నాయని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ జీఎస్టీతో ప్రజలకు సూపర్ గా పొదుపు జరిగిందని సీఎం అన్నారు. ఆంధ్రప్రదేశ్ అత్యధిక పెట్టుబడులు సాధిస్తోందని విశాఖలో ఆర్సెల్లార్ మిట్టల్, 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా హబ్ వస్తోందని, నెల్లూరులో భారత్ పెట్రోలియం కార్పోరేషన్ రిఫైనరీ వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, పారిశ్రామిక, రక్షణ రంగాలకు చెందిన రూ. 13,429 కోట్ల విలువైన అభివద్ధి పనులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారని పేర్కొన్నారు.

**శ్రీశైల మల్లిఖార్జునుడ్ని దర్శించిన ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం..**

కర్నూలు విమానాశ్రయం నుంచి శ్రీశైల క్షేత్రానికి హెలికాప్టర్ లో వెళ్లిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైల మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న శక్తిపీఠంలోని భ్రమరాంబ అమ్మవారిని దర్శించి.. వేదపండితుల ఆశీర్వచనాలను తీసుకున్నారు. శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లిన ప్రధాని మోదీ సహా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెళ్లారు. స్ఫూర్తి కేంద్రంలోని దర్బార్ హాల్, ధ్యాన మందిరాన్ని ప్రధాని సందర్శించారు.

## దేశ ఆర్ధిక విప్లవానికి ఏపీ కీలక ప్రాంతం

-మొదటిపేజీ తరువాయి

సాధన సంకల్పానికి స్వర్ణాంధ్ర లక్ష్యం మరింత బలం అందిస్తుంది. డబుల్ ఇంజన్ సర్కార్ ఆంధ్రప్రదేశ్ వేగాన్ని మరింతగా పెంచుతుంది. భారత్ దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి వేగాన్ని ప్రపంచం గమనిస్తోంది. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజం ఏపీలో అతిపెద్ద పెట్టుబడిని ప్రకటించింది. దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అమెరికా వెలుపల భారీ పెట్టుబడితో ఏపీలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ హబ్ పెడుతున్నట్టు గూగుల్ సీఈఓ చెప్పారు. డేటా సెంటర్,ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్ లాంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయి. ప్రపంచ దేశాలను కలుపుతూ వేయనున్న సబ్ సీ కేబుల్ ద్వారా తూర్పు తీరం బలోపేతం అవుతుంది. విశాఖలో ఏర్పాటు కానున్న కనెక్టివిటీ హబ్ భారత్ కే కాదు ప్రపంచానికి సేవలందిస్తుంది... సీఎం చంద్రబాబు విజన్ ను అభినందిస్తున్నాను. దేశ ప్రగతికి ఆంధ్రప్రదేశ్ అభివద్ధి చాలా కీలకం ఏపీ అభవద్ధి చెందాలంటే రాయలసీమ కూడా అభివద్ధి అంతే అవసరం. కర్నూలులో ప్రారంభించిన ప్రాజెక్టులు ఈ ప్రాంత ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయి. పారిశ్రామిక అభివద్ధి వేగంగా జరుగుతుంది. ఏపీ వేగవంతమైన అభివద్ధి కోసం కొప్పర్తి %-%ఒర్వకల్ పారిశ్రామిక నోడ్ల ద్వారా పచ్చే పెట్టుబడులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి. కర్నూలులో భారత్ డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేయాలని ఏపీ నిర్ణయించటం సంతోషదాయకం అని అన్నారు. అంతకుముందు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలిసి ప్రధాని నరేంద్రమోదీ శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వార్లను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కుప్పంలో జిఎస్టీ 2.0 అవగాహన ర్యాలీ

### ట్రాక్టర్ నడిపి ఆకట్టుకున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 16:**



ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జిఎస్టీ 2.0 విధానాల వల్ల సాధారణ ప్రజలు, వ్యాపార వర్గాలకు కలిగే ప్రయోజనాలను తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో గురువారం నాడు రవాణా శాఖ ఆధ్వర్యంలో కుప్పం పట్టణంలో ర్యాలీ ఘనంగా జరిగింది. పట్టణంలోని ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్ షోరూముల యజమానులు, వ్యాపారవేత్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ర్యాలీలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొని, కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీ వల్ల ప్రజలకు కలిగే లాభాలను వివరించారు. అనంతరం ఆయన ట్రాక్టర్‌ను స్వయంగా నడపడం పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మాట్లాడిన కంచర్ల శ్రీకాంత్ జిఎస్టీ 2.0 విధా నం సాధారణ ప్రజలకు అనుకూలంగా రూపుదిద్దుకుంది. వాహనాలు, వ్యవసాయ యంత్రాలపై పన్ను తగ్గింపుతో రైతులకు, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఉపశమనం లభించనుంది. వ్యాపారవేత్తలకు సులభమైన పన్ను విధానం, పారదర్శక వ్యవస్థ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, టౌన్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కడ సలహా కమిటీ సభ్యులు రాజ్ కుమార్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, నియోజకవర్గ మైనారిటీ విభాగ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, ఆటో యూనియన్ నాయకులు ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం బాలికలు ఉన్నత పాఠశాలకు

### క్రీడా పరికరాల పంపిణీ కార్యక్రమం!



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 16:**

విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడా రంగంలో కూడా రాణించాలని ప్రోత్సహించే లక్ష్యంతో, రూ.25,000 విలువైన క్రీడా పరికరాలను కుప్పం బాలికల ఉన్నత పాఠశాలకు శ్రీరామ లింగం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో కీలక పాత్ర పోషిస్తాయి, అవి శారీరక దృఢత, మానసిక స్థైర్యం, జట్టు భావన, నాయకత్వ గుణాలను పెంపొందిస్తాయి. ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు విద్యార్థులలో కొత్త ఉత్సాహం, స్ఫూర్తి నింపుతాయి.ఈ క్రీడా పరికరాల ద్వారా విద్యార్థులు మరింత ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొని,రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలనరు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, వెంకటేష్ బాబు, ఉపాధ్యాయులు, టిడిపి నాయకుడు, జోషి ఫౌండేషన్ కుప్పం, సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్ఐసీ తక్కువ ప్రీమియంతో

# రెండు కొత్త స్కీమ్స్ ప్రారంభం




ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) మరో రెండు కొత్త పాలసీలను తీసుకువచ్చింది. జన సురక్ష, బీమా లక్ష్మి పేరుతో ఈ స్కీమ్స్ తీసుకురాగా నేటి నుండే వీటికి అప్లై చేసుకోవచ్చు.వీటిలో తక్కువ ఆదాయం ఉన్నవారి కోసం జర సురక్ష, మహిళల కోసం బీమా లక్ష్మి స్కీమ్స్ ఉన్నాయి. పేద, మధ్య తరగతి ప్రజలకు బీమా కల్పించాలనే ఉద్దేశ్యంతో జన సురక్ష స్కీమ్ తీసుకువచ్చింది. ఇదినాన్ లింక్డ్, నాన్ ఇన్సూరెన్స్ స్కీమ్ మార్కెట్ లో వచ్చే లాభ నష్టాలతో దీనికి సంబంధం ఉండదు. ఇందులో ప్రీమియం తక్కువగా ఉంటుంది. ఈ స్కీమ్‌కు స్త్రీ, పురుషులు ఎవరైనా అప్లై చేసుకోవచ్చు. దీనికి అప్లై చేసుకుం దుకు అర్హత వయస్సు 18 నుండి 55 ఏళ్ల మధ్య ఉండాలి. పాలసీ టర్మ్ 12 నుండి 20 ఏళ్ల వరకు ఉంటుంది. ఇందులో రూ.1లక్ష నుండి రూ.2 లక్షల వరకు కవరేజ్ లభిస్తుంది. మెడికల్ అవసరాల కోసం ఈ పాలసీ పనిచేయదు. ఇక బీమా లక్ష్మి స్కీమ్‌ను కేవలం మహిళల కోసమే తీసుకువచ్చారు. ఇందులో బీమా మరియు పొదుపు రెండు కలిపి ఉంటాయి. దీనికి కూడా మార్కెట్ ఒడిదుడుకులతో సంబంధం ఉండదు. ఇందులో మూడు రకాల ఆప్షన్స్ ఉంటాయి. వాటిని బట్టి పాలసీని ఎంచుకోవచ్చు. పాలసీ వ్యవధి 25ఏళ్లు కాగా 7 నుండి 15ఏళ్ల వరకు చెల్లింపుల వ్యవధి ఎంచుకునే అవకాశం ఉంది. పాలసీ తీసుకునేందుకు కనీస వయసు 18ఏళ్లు కాగా గరిష్ఠ వయసు 50ఏళ్లుగా ఉంది. ఇందులో కనీస బీమా రూ.2 లక్షలు కాగా గరిష్ఠంపై పరిమితి లేదు. ఇక ఈ పాలసీలో మూడు ఆప్షన్స్ ఉన్నాయి. ఆప్షన్ 1, పాలసీ చెల్లింపు వ్యవధి పూర్తైన తరవాత 50 శాతం మొత్తాన్ని వెనక్కి ఇస్తారు. ఆప్షన్ 2, ప్రతి 2ఏళ్లకు హామీ మొత్తంలో నుండి 7.7శాతం చొప్పున 12 సార్లు చెల్లిస్తారు. ఆప్షన్ 3లో ప్రతి నాలుగేళ్లకు హామీ మొత్తంలో 15 శాతం చొప్పున 6సార్లు వెనక్కి తీసుకోవచ్చు. ప్రీమియం చెల్లింపుపై ఏడాదికి 7శాతం చొప్పున గ్యారెంటీడ్ అడిషన్ చేరుస్తారు. మెచ్యూరిటీ సమయంలో బీమా హామీ మొత్తంతో కలిపి గ్యారెంటీడ్ అడిషన్‌ను చెల్లిస్తారు. అంతే కాకుండా పాలసీ మధ్యలో పాలసీదారుడికి ఏమైనా జరిగితే వార్షిక ప్రీమియంకు 10 రెట్లు లేదా బీమా హామీ మొత్తంలో ఏది ఎక్కువ ఉంటే అది చెల్లిస్తారు. ఇందులో వీలును బట్టి నెలకోసారి, త్రైమాసికానికి, ఆరు నెలలకు, ఏడాదికి వీలును బట్టి ప్రీమియం చెల్లింపు వ్యవధి ఎంచుకోవచ్చు.

# లేఆఫ్‌ల వేళ ఉద్యోగులకు ఇన్ఫోసిస్ బంపర్ ఆఫర్




ఓవైపు టెక్ సంస్థల్లో లేఆఫ్‌లు కొనసాగుతోన్న వేళ.. దేశీయ సాఫ్ట్‌వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ సంస్థలో లాటరల్ హైరింగ్ నియామకాల బాధ్యతను ఉద్యోగులకే అప్పగించింది. కొత్త టాలెంట్ వెతికి వారిని కంపెనీకి రిఫర్ చేస్తే రూ.50వేల వరకు ప్రోత్సాహకాలు ఇస్తామని బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఈ మేరకు తమ ఉద్యోగులకు ఇన్ఫోసిస్ (%×అటశీంఎం%) ఇంటర్నల్ మెయిల్‌లో సందేశం పంపింది. ఇంజినీరింగ్, క్వాలిటీ ఇంజినీరింగ్, స్ట్రాటజిక్ టెక్నాలజీ గ్రూప్, ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్ ఇంటిగ్రేషన్ అండ్ సర్వీసెస్ విభాగాల్లో ఇన్ఫీ ఈ నియామకాలు చేపట్టనుంది. దేశవ్యాప్తంగా తమ అన్ని బ్రాంచీల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు రిక్రూట్‌మెంట్ చేపట్టింది. పొజిషన్ బట్టి రెండు నుంచి 15 ఏళ్ల అనుభవం ఉన్న ఉద్యోగులను తీసుకోనుంది. ఆయా విభాగాల్లో అర్హత కలిగిన అభ్యర్థులను ఉద్యోగులు కంపెనీకి సిఫార్సు చేయొచ్చని ఇన్ఫీ తమ మెయిల్‌లో వెల్లడించింది. ఉద్యోగులు రిఫర్ చేసిన అభ్యర్థులు ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయితే.. ఆ ఉద్యోగులకు ప్రోత్సాహకం దక్కనుంది. లెవల్-3 నియామకాలకు రూ.10వేలు, లెవల్-4 జాబ్‌లకు రూ.25వేలు, లెవల్-5లో రూ.35వేలు, లెవల్-6 ఉద్యోగా లకు రిఫర్ చేసిన వారికి రూ.50వేలు బోనస్ ఇస్తామని కంపెనీ వెల్లడించింది. అయితే, ఇంటర్వ్యూకు వచ్చే అభ్యర్థి గత ఆరు నెలల్లో ఇన్ఫీ ఎంపిక ప్రక్రియకు హాజరుకాని వారై ఉండాలని షరతు పెట్టింది. ఇటీవల టీసీఎస్ భారీస్థాయిలో లేఆఫ్‌లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ ఇన్ఫీ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇక, ఇన్ఫోసిస్ తమ రెండో త్రైమాసిక ఫలితాలను గురువారం (అక్టోబరు 16న) ప్రకటించనుంది. మరోవైపు ఉద్యోగి పనితీరు పైనా కంపెనీ సమీక్ష ప్రారంభించింది. దీంతో త్వరలోనే కంపెనీలో వేతన పెంపు ఉండొచ్చనే సంకేతాలు కన్పిస్తున్నాయి.

# వైభవ్ సూర్యవంశీ గురించి ఆ మాట అస్సలు నమ్మను



భారత్‌తో పాటు ప్రపంచ క్రికెట్ వర్గాల్లో వైభవ్ సూర్యవంశీ పేరు ఓ సంచలనం. పదమూడేళ్ల వయసులోనే ఐపీఎల్ వేలంలో ఏకంగా రూ. 1.10 కోట్లకు అమ్ముడు పోయిన ఈ బిహారీ పిల్లాడు.. పద్నాలుగేళ్ల వయసులోనే క్యాచ్ రిచ్ లీగ్‌లో ఎంట్రీ ఇచ్చాడు. ఐపీఎల్-2025లో రాజస్థాన్ రాయల్స్ కు ప్రాతినిథ్యం వహించిన వైభవ్.. కేవలం 35 బంతుల్లోనే శతక్కొట్టి అతిపిన్న వయసులో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఆ తర్వాత భారత అండర్-19 క్రికెట్ జట్టు తరఫున ఇంగ్లండ్, ఆస్ట్రేలియా గడ్డపై ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ సత్తా చాటాడు.

**బిహార్ జట్టు వైస్ కెప్టెన్‌గా ప్రమోషన్**

ఇక వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం రంజీ ట్రోఫీ 2025-26 సీజన్‌తో బిజీగా ఉన్నాడు. బిహార్ జట్టు వైస్ కెప్టెన్‌గా ప్రమోషన్ కొట్టేసిన వైభవ్.. ప్లేట్ గ్రూప్‌లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్ జట్టుతో జరుగుతున్న మ్యాచ్‌లో విఫలమయ్యాడు.

**టీ20 తరహాలో చెలరేగి.. నిరాశపరిచి**

రంజీలోనూ టీ20 తరహా విధ్వంసకర బ్యాటింగ్‌కు దిగిన వైభవ్.. అరుణాచల్ ప్రదేశ్ బౌలర్ యాబ్ నియా బౌలింగ్‌లో ఒక సిక్స్, రెండు ఫోర్లు బాది.. ఆ వెంటనే క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. తద్వారా ఐదు బంతుల్లో 14 పరుగులు చేసి నిష్క్రమించాడు.

**ఆశ్చర్యపోయా**

ఈ నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ గురించి ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హెడెన్ గతంలో చేసిన వ్యాఖ్యలు తాజాగా తెరమీదకు వచ్చాయి. టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి ఈ విషయం గురించి మాట్లాడుతూ.. "ఆరోజు నిజంగా నేను ఆశ్చర్యపోయా. జైపూర్‌లో కామెంట్రీ చేస్తున్నా. నాలుగో ఓవర్లో లైవ్‌లోకి వెళ్లా. అయితే, ఆ సమయంలో మాకు ఓ కామెంటేటర్ తక్కువగా ఉన్నారు. తొమ్మిది, పదో ఓవర్.. అప్పుడే వైభవ్ సెంచరీ చేశాడు. తనదైన శైలిలో శతక్కొట్టేశాడు. మొహమ్మద్ సిరాజ్, ఇషాంత్ శర్మ వంటి మేటి బౌలర్లను చితక్కొడుతూ.. ఎక్స్‌ట్రా కవర్, మిడ్ వికెట్ మీదుగా షాట్లు బాదాడు.

**అతడి వయసు పద్నాలుగే అంటే నమ్మను**

ఆ సమయంలో హైడోస్ (మాథ్యూ హెడెన్) అక్కడే ఉన్నాడు. అప్పుడు తను.. 'ఓహ్.. అతడి వయసు పద్నాలుగే అంటే నేను అస్సలు నమ్మను' అంటూ ఎగ్జైట్ అయ్యాడు. ఇందుకు నేను బదులిస్తూ.. 'కమాన్.. కామ్‌డౌన్' అన్నాను" అంటూ విల్లో టాక్ షోలో రవిశాస్త్రి పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నాడు. కాగా ఐపీఎల్-2025లో గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్ సందర్భంగా వైభవ్ ఫాస్టెస్ట్ సెంచరీ బాదిన విషయం తెలిసిందే.

# విధ్వంసకర వీరుడికే ప్రతిష్టాత్మక అవార్డు.. సహచరుడు పోటీ పడినా..!



టీమిండియా నయా విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ ప్రతిష్టాత్మక ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు గెలుచుకున్నాడు. సెప్టెంబర్ నెలకు గానూ అభిషేక్ ఈ అవార్డును కైవసం చేసుకున్నాడు. ఈ అవార్డు కోసం అభిషేక్‌తో పాటు మరో టీమిండియా ఆటగాడు కుల్దీప్ యాదవ్, జింబాబ్వే బ్యాటర్ బ్రియాన్ బెన్నెట్ పోటీ పడ్డారు. ఓటింగ్ అనంతరం అభిషేక్ విజేతగా ఆవిర్భవించాడు. అభిషేక్ ఈ అవార్డు గెలుచుకోవడం ఇది మొదటిసారి. భారత్ తరఫున ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు గెలుచుకున్న 10వ ఆటగాడు అభిషేక్. అభిషేక్‌కు ముందు శుభ్‌మన్ గిల్ (4 సార్లు), బుమ్రా (2), శ్రేయస్ అయ్యర్ (2), పంత్, అశ్విన్, భువనేశ్వర్ కుమార్, విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్, సిరాజ్ ఈ అవార్డు గెలుచుకున్నారు. అభిషేక్ సెప్టెంబర్ నెలలో విశేషంగా రాణించినందుకు ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు దక్కింది. టీ20 ఆసియా కప్‌లో అతను 7 మ్యాచ్‌ల్లో 200 స్ట్రైక్ రేట్‌తో, 44.85 సగటున 314 పరుగులు చేశాడు. అభిషేక్ ప్రదర్శనల కారణంగా భారత్ ఆసియా కప్‌ను సునాయాసంగా గెలుచుకుంది. అభిషేక్ ప్రస్తుతం అంతర్జాతీయ టీ20ల్లో నంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. ఆసియా కప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచి, ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ అవార్డు గెలుచుకున్న అభిషేక్.. ఆ ప్రదర్శనల తర్వాత ఐసీసీ టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్ చరిత్రలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు.

**మహిళల విభాగంలో మంధన**

మహిళల విభాగంలో సెప్టెంబర్ నెల ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు టీమిండియాకే చెందిన స్మృతి మంధనకు దక్కింది. గత నెలలో ఆసీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో (58, 117, 125) విశేషంగా రాణించినందుకు ఆమె ఈ అవార్డును కైవసం? చేసుకుంది. ఈ అవార్డు కోసం మంధనతో పాకిస్తాన్‌కు చెందిన సిద్రా అమీన్, సౌతాఫ్రికాకు చెందిన తజ్మిన్ బ్రిట్స్ పోటీ పడ్డారు. తిరుగులేని ప్రదర్శన కారణంగా మంధననే ఈ అవార్డు వరించింది.

## పల్లెనిద్రతో ప్రజలకు మరింత భరోసా

### సిఐ మంజునాథ్ రెడ్డి

**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్16 :**



గ్రామాలు, వార్డుల్లో పోలీసులు నిర్వహిస్తున్న పల్లెనిద్ర కార్యక్రమంతో ప్రజలకు మరింత భరోసా కల్పిస్తున్నామని గాజులమండ్యం సీఐ మంజునాథ్ రెడ్డి తెలిపారు. గురువారం రాత్రి గాజులమండ్యం ఎస్సీ కాలనీలో " పల్లెనిద్ర" కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పల్లె నిద్ర కార్యక్రమంతో ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని కలిగిస్తున్నామన్నారు. నేరాల నియంత్రణ, ప్రజల సహకారంతో పోలీసుల్ని మరింత బలో పేతం చేయడమే పల్లె నిద్ర ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో చిన్నచిన్న గొడవలు పెద్ద నేరాలుగాను, శాంతిభద్రతల సమస్యగా మారే అవకాశం ఉంటుందని, ఇలాంటి అంశాలను క్షేత్రస్థాయిలో గుర్తించి, త్వరలో చేపడుతున్నామన్నారు. పోలీసు స్టేషన్లకు వెళ్లకుండానే వారి సమస్యలను నేరుగా పోలీసు అధికారులకు తెలిపేందుకు పల్లెనిద్ర ఒక వేదికగా నిలుస్తుంది అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విషయాలను, గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల మధ్య గల విభేదాలను, భూతగాదాలను క్షేత్రస్థాయిలో గుర్తించి, శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసేందుకు, ప్రజలకు రక్షణగా నిలిచే చట్టాలు, సైబర్ మోసాలు, మహిళలు, రహదారి పట్ల, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఐ ప్రవళిక, ఏఎస్ఐ జగదీష్ నాయుడు, కానిస్టేబుల్ మునస్వామి పాల్గొన్నారు.

## కుప్పం షాదీఖానాను పరిశీలించిన చైర్మన్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్16:**

కుప్పం పట్టణంలోని షాదీఖానాను గురువారం చైర్మన్ సర్దార్ భాష పరిశీలించారు. షాదీఖానాను త్వరగా మరమ్మతులు చేసి అందుబాటులో తెస్తామని తెలిపారు. షాది ఖానామాజీ చైర్మన్ అన్సర్ భాషతో సలహాలు సూచనలు తీసుకున్నారు. పాత షాదీఖానాతో పాటు కొత్తగా నిర్మించే షాదీఖానాలను మైనార్టీలకు త్వరగా అందుబాటులో తెచ్చేలా నూతన కమిటీ కృషి చేస్తుందని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నేతగని పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143